01ATP30F_01ATP30F.qxd 30-04-2024 PM 11:11 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 01 మే 2024 పేజీలు : 04


# గుంతకల్లులో గుమ్మనూరుకు ఎదురుగాలి

✦ టిడిపి నుంచి వైసీపీలోకి చేరికల వరద ✦ టిడిపి సీనియర్‌లను డోంట్ కేర్..

**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో**

మాజీ మంత్రి, గుంతకల్లు టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఎన్నికల ప్రచారంలో ఎదురుగాలి వీస్తోంది. అసమ్మతి కొనసాగుతోంది. టిడిపిలో ముందు నుంచి ఉన్ననేతలు అంటీ అంటనట్లు ఉన్నారని ఆరోపణలు ఉన్నాయి. టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం బంధు వర్గానికి ప్రాదర్శిస్తున్నాడని, నియోజకవర్గంలోని మండలాలకు తన కుటుంబ సభ్యులను ఇన్‌చార్జ్‌లుగా నియమించారని పార్టీలో క్రియాశీలికంగా ఉన్న కార్యకర్తలు ఆదోళన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ నేతల దౌర్జన్యాలు ఎదుర్కొని పార్టీ కోసం కష్టపడిన వారికి ఇప్పుడు ప్రాధాన్యత లేదని కార్యకర్తలు వాపోతున్నారు. మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం ఎన్నికల ముందు వై ఎస్ఆర్‌సిపిని వీడి టిడిపి తీర్థం పుచ్చుకుని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు ల్యాండ్ అయిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినప్పటి నుంచి గుంతకల్లు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ వర్గం చంద్రబాబునాయుడు నారా లోకేష్ డబ్బులకు అమ్ముడుపోయారని అందుకనే గుమ్మనూరు జయరాముని ప్రకటించారని లోకల్ ముద్దు నాన్ లోకల్ వద్దు అని టిడిపి నేతలు పార్టీ కార్యాలయంలో ఉన్నటువంటి ఫోటోలు సైతం పగలగొట్టి రాస్తారోకోలు చేసిన విషయం తెలిసిందే. చంద్రబాబు నాయుడు పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్‌ని బుజ్జగించినప్పటికీ ఫలితం దక్కలేదని రంగంలోకి దిగిన వైకుంఠం ప్రభాకర్ చౌదరి సర్ది చెప్పినప్పటికీ నామినేషన్‌లో తప్ప ఎక్కడా కనిపించలేదని అభిప్రాయం ఉంది. మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్, వెంకటశివుడు యాదవ్ ప్రచారంలో పూర్తిగా దూరం ఉన్నారు. వెంకటసుడు యాదవ్‌కు అనంతపురం పార్లమెంట్ అధ్యక్షునిగా నియమించినప్పటికీ నామమాత్రపు గానే ప్రచారంలో పాల్గొంటున్నారు అని ఆరోపణలు ఉన్నాయి. 2019 జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన కొత్రికే మధుసూదన్ గుప్తా గుమ్మనూరు జయరాంకు ఇంతవరకు సహకరించలేదు. కొద్ది రోజుల క్రితం వైసీపీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాజీ ఎమ్మెల్యే

మిగతా 2 లో....

## అనంతపురంలో వాహన తనిఖీలో కదిరి నేతకు చెందిన వాహనంలో రూ.2 కోట్ల పైబడి నగదు స్వాధీనం



నగదు స్వాధీనం చేసుకున్న దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి**

అనంతపురంలో వాహన తనిఖీలో కదిరి నేతకు చెందిన వాహనంలో రూ.2 కోట్ల పైబడి నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ.. డబ్బు తరలిస్తున్న కదిరి టిడిపి అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ వాహనంగా వెహికల్ రిజిస్ట్రేషన్ ఉందని, అనంతపురం విద్యుత్ నగర్‌లో పోలీసుల తనిఖీలు కోటిన్నర నగదు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతపురం నుంచి కదిరి వెళ్తున్న వాహనంలో తనిఖీల్లో పట్టుబడ్డ వాహనంలో మొత్తం 3 బ్యాగుల్లో ఉన్న నగదు లెక్కిస్తున్న పోలీసులు,సమగ్ర విచారణ చేపట్టిన పోలీసులు.

# మోసాలు,అరాచక పాలనకు ముగింపు పలుకుదాం

✦ ప్రతి గ్రామాభివృద్ధికి నాది బాధ్యత - ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పరిటాల సునీత

✦ ఘన స్వాగతం పలికిన మండల ప్రజలు,పార్టీ కార్యకర్తలు

**ఆత్మకూరు ఎప్రిల్ 30 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న పరిటాల సునీత

తెలుగుదేశం,బీజేపీ,జనసేన కూటిమి 25 పథకాలతో మీ మందుకు వస్తూందని ఇది అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపడుతుందని తెదేపా నాయకురాలు మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా పరిటాల సునీత ముట్టాల, గొరిందిడ్ల, గొరిదిండ్ల తాండా,పి.సిద్దరాంపురం, పి.యాలేరు, పంపనూరు, పంపనూరు తాండా,వడ్డిపల్లి, తలుపూరు గ్రామాల్లో కార్యకర్తలు,నాయకులతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామాల్లో ఎండను సైతం లెక్కచేయకుండా టిడిపి అభ్యర్థి పరిటాల సునీతకు అయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు.పలువురు గజమాల లతో అమెను సత్కరించారు.గ్రామాల్లో రోడ్డు షో తోపాటు, ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా అయా గ్రామాల్లో కూటమి అభ్యర్థి పరిటాల సునీత మాట్లాడుతూ 25 పథకాలతో మీ ముందుకు వస్తున్నామని,గత తెదేపా పాలనలో రాప్తాడు నియోజకవర్గంలో 5 వేల కోట్లతో గ్రామాల్లో ఎంత అభివృద్ధి చేశాన్నది తెలియజేశారు.ఈ 5ఏళ్ల పాలనలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఇందులో 10వ శాతం అయిన అభివృద్ధి చేశారని ఎద్దేవా చేశారు. ప్రజలకు అభివృద్ధి పనులు చేయని ఇలాంటి నాయకున్ని గెలిపించుకుని మీరు ఏం సాధిస్తారని వైసీపీ నేతల్ని ప్రశ్నించారు.కాలువ కోసం భూములు కోల్పోయిన రైతులందరికీ న్యాయం చేస్తామని పరిటాల సునీత హామీయిచ్చారు. 2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ఉంటే రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామా లన్ని సస్యశ్యామలం అయ్యేవన్నారు.ఈ ఎన్నికల్లో ప్రజలంతా అలోచించి మంచి నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ ప్రచార కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు,మండల ఇన్‌ఛార్జ్ దర్మవరపు బాలాజీ, మాజీ యం పిపి మారెక్క, అనీల్ చౌదరి, రాష్ట్ర తెలుగు యువత్ ప్రధాన కార్య దర్శి నారాయణ స్వామి, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి, రాష్ట్ర నాయిబ్రహ్మణ సాధికారక కమిటీ సభ్యులు మంగళి అనంద్, రాప్తాడు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు రాజారమేష్, నియోజకవర్గ వాల్మీకి సాధికారిక కమిటీ సభ్యులు కందుల ఓబుళపతి,మండల రైతుల సంఘం అధ్యక్షులు రవీంద్రరెడ్డి,మండల తెదేపా నాయకులు కృష్ణమోహన్ చౌదరి, మనోరంజన్, ఆవుల మాధవరెడ్డి, మట్టం ప్రభాకరరెడ్డి, సుబ్బర హరికృష్ణ ,అక్కులప్ప,రాం దాసు ,పూల ఓబుళపతి, బాబా, చెన్నమ్మ,వద్మావతి,గొరిదిండ్ల సందీప్‌చౌదరి, పి.యాలేరు నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షులు తేజారెడ్డి, జయశీల, సాయినాధ్ రెడ్డి, మెకానిక్ మహేష్,ఈడిగ మురళీ,బేల్దారి ఓబుళపతి,ఎగవింటి నాగరాజు,గోపాల్, పాల్గొన్నారు.

# చంద్రబాబు మేనిఫెస్టో అనేది పెద్ద మోసం

- సాధ్యం కాని హామీలతో రాష్ట్ర ప్రజలను మరోసారి వంచించాలని చూస్తున్నారు
- కూటమిగా ఉంటూ టిడిపి, బిజెపి, వేరువేరు మేనిఫెస్టోలా..?
- మేనిఫెస్టో రిలీజ్ సమయంలో ఆ ప్రతిని పట్టుకోవడానికి కూడా బిజెపి ప్రతినిధి వెనుకాడుతున్నాడు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ధ్వజం



మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో**

రానున్న ఎన్నికల్లో ఎలాగైనా గట్టెక్కాలని చంద్రబాబు ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను వంచించాలని చూస్తున్నాడు. ఈ రోజు ఆయన మేనిఫెస్టో చూస్తేనే అర్థమవుతోందని రాప్తాడు ఎమ్మెల్యేతోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించారు. మంగళవారం అనంతపురంలోని తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ మేయర్‌రాగే పరుశురామ్, వైసీపీ నేత ధనుంజయ యాదవ్‌తో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్‌డిఎ మేనిఫెస్టో, టిడిపి మేనిఫెస్టోపై ప్రత్యేక చర్చ జరుగుతోంది. ఎన్‌డిఎలో అంతర్భాగమైన టిడిపి ఒక మేనిఫెస్టో, రిలీజ్ చేస్తే, ఎన్‌డిఎ ఒక మేనిఫెస్టో రిలీజ్ చేస్తున్నారు. చంద్రబాబు చెప్పే సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించి ఏ ఒక్క ఎన్‌డిఎ మేనిఫెస్టోలో లేవు. నరేంద్రమోదీకి తెలిసి చంద్రబాబు మేనిఫెస్టో రిలీజ్ చేయలేదు. దేశ వ్యాప్తంగా ఈ సూపర్ సిక్స్ పథకాల మేనిఫెస్టో ప్రకటిస్తారా..? లేదంటే చంద్రబాబుకు బిజెపికి సంబంధం లేదా.. ? ఒకవేళ మళ్లీ బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తే చంద్రబాబు హామీలకు కేంద్రం బాధ్యత వహిస్తుందా..? అని ఎమ్మెల్యే ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ రోజు జగన్‌మోహన్‌రెడ్డి ఇస్తున్న రైతు భరోసాలో ఆరు వేలు కేంద్రం ఇస్తోంది. కేంద్రం ఎంత ఇస్తుంది.. రాష్ట్ర వాటా ఎంత ఉంది అనే బాధ్యతాయుతంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. ఉపాధి హామీ పథకానికి కేంద్రం ఎంత నిధులు ఇస్తోంది. దానికి రాష్ట్ర వ ఆటా ఎంత.. అనే బాధ్యతాయుతంగా అమలు చేస్తున్నారు. ఇలా ఒక పద్ధతి అనేది లేకుండా ఎ న్‌డిఎ ఒక మేనిఫెస్టో రిలీజ్ చేస్తే, భాగస్వామిగా ఉన్న టిడిపి మరో మేనిఫెస్టో రిలీజ్ చేయడం చూస్తుంటే జనాలను మళ్లీ మోసం చేస్తున్నారనేది అర్థమవుతోంది. ప్రజలను పిచ్చోళ్లను చేస్తున్నారు. అందరూ ఒక వేదికపైకి వచ్చి 15 ఏళ్లపాటు ప్రత్యేక హోదా ఇస్తామని ఇచ్చిన హామీకే దిక్కులేదు. టిడిపి మేనిఫెస్టో రిలీజ్ సమయంలో ఆ ప్రతిని పట్టుకోవడానికి కూడా బిజెపి ప్రతినిధి వెనుకాడుతున్నాడన్నారు. మాకు సంబంధం లేదనే విషయాన్ని ఆయన చెప్పకనే చెబుతున్నాడు. ఆ వీడియో వైరల్ అవుతోంది అని ఎమ్మెల్యే వివరించారు. ఎపిలో ఏదైతే చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేశాడో.. దాన్ని దేశ వ్యాప్తంగా బిజెపి అమలు చేస్తుందా.. అనేది చెప్పాలి, జిల్లాలో బిజెపి తరుపున పోటీ చేస్తున్న సత్యకుమార్ టిడిపి మేనిఫెస్టోను అమలు చేయిస్తామని ఎన్‌డిఏతో హామీ ఇప్పించగలడా..? మీ ముగ్గురు కలిసి ప్రత్యేక హోదా తెస్తామని చెప్పారు తేలేకపోయారు, ఢిల్లీ రాజధానిని తలదన్నేలా ఇక్కడ రాజధాని కడతామని చెప్పి పట్టించుకోలేదు. మోడీ ఇచ్చిన హామీలకి దిక్కులేదు. ఎన్నికలకైతే ముగ్గురు కలిశారు. కాని మేనిఫెస్టో మాత్రం చంద్రబాబు ప్రకటిస్తున్నాడు. ఢిల్లీ రాజధానిని తలదన్నేలా ఇక్కడ రాజధాని కడతామని చెప్పి పట్టించుకోలేదు. మోదీ ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఎన్నికలకైతే ముగ్గురు కలిశారు కానీ మేనిఫెస్టో మాత్రంచంద్రాబాబు ప్రకటిస్తున్నాడు. 14 ఏళ్ల పాలనలో కనీసం 2 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేని చంద్రబాబు ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించడం నమ్మదగిందా..? నిరుద్యోగులను మోసం చేయడానికి కాదా..? 2014 ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చిన చంద్రబాబు అందులో ఏ ఒక్కటైనా సక్రమంగా అమలు చేశాడా..? ప్రస్తుత మేనిఫెస్టో పరిశీలిస్తే.. ఉద్యోగులు, ప్రజలకు వంచించి లాగానే ఉందన్నారు. ఉమ్మడి మేనిఫెస్టోలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఫోటులు మాత్రమే ఉన్నాయి. బిజెపి వారి ఫోటోలు లేవంటే ఆ పార్టీ ఈ మేనిఫెస్టోను ఒప్పుకోలేదు. చంద్రబాబు హామీలను కేంద్రం కూడా నమ్మడం లేదు. మన మోడీ గ్యారెంటీ పేరుతో బిజెపి మేనిఫెస్టో విడుదల చేసింది. ఇందులో చంద్రబాబు ప్రజాగళం పేరుతో విడుదలచేసిన మేనిఫెస్టోలోని అంశాలు ఎక్కడా లేవు. జగన్‌మోహన్‌రెడ్డిని రాళ్లతో కొట్టి చంపితే దిక్కెవరు అని మాట్లాడుతున్నాడు. ఫ్యాక్షనిస్టులా ఫ్యూడలిస్టులా 420లా వచ్చి అపద్దాల కోరులా చంద్రబాబు వ్యవహారం ఉంది. 120 కోట్ల జనాభా క లిగిన దేశానికి బిజెపి 10 లక్షల కోట్లకు సంబంధిత పథకాలు ఇస్తే, 5 కోట్ల జనాభా ఉన్న రాష్ట్రానికి చంద్రబాబు 6 లక్షల కోట్ల హామీలు చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రజలు చంద్రబాబును నమ్మరు. చంద్రబాబు మేనిఫెస్టో అనేది పెద్ద మోసపూరితమైన కుట్రకు తెరలేపాడు తస్మాత్ జాగ్రత్త..!

# వైసీపీ ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

- ఎప్పుడూ మీకు అండగా ఉంటా - ప్రజలే నాకు బలం - తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి





మాట్లాడుతున్న జెసి ప్రభాకర్‌రెడ్డి, కార్యక్రమానికి హాజరైన టిడిపి కార్యకర్తలు, నాయకులు

**అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త బ్యూరో**

తాడిపత్రి పట్టణంలో అనంతపురం జిల్లా వాసులతోపాటు కర్నూలు, కడప జిల్లా వాసులు కూడా నివాసం ఉంటున్నారని, తాడిపత్రి ప్రాంతంలో నేను పుట్టడం అదృష్టమని ఈ ప్రాంతం అభివృద్ధి కోసం తమ కుటుంబానికి ఎన్ని కష్టాలు వచ్చినా ప్రజలకు అండగా నిలిచామని వారి కోసం ఏమైనా చేస్తామని తాడిపర్తఇ మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. ఈ ఎన్నికల్లో తాడిపత్రి నియోకవర్గంలో టిడిపి గెలుపే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి మేనిఫెస్టోను ఇంటింటికీ తిరిగి వివరించాలని ఆయన టిడిపి కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం పెద్దవడుగూరు మండల కేంద్రంలో టిడిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అనంతపురం లోక్ సభ టిడిపి అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సచివాలయ వ్యవస్థ, వాలెంటరీ వ్యవస్థ కొనసాగుతుందన్నారు. సచివాలయ వ్యవస్థలో పాలన పరంగా ఇంకా మెరుగ్గా చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ ప్రభుత్వం రైతుల భూములు లాక్కునే విధంగా చట్టాలు తీసుకొస్తోందని, ఈ చట్టాల వల్ల వైసీపీ నేతల కబంధ హస్తాల్లోకి రైతుల భూములు వెళ్తాయని ఈ విషయాన్ని జనంలోకి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా మున్సిపల్ ఎన్నికలు జరిగితే తాడిపత్రిలో మాత్రమే టిడిపి తరుపున మేము చేజిక్కించుకున్నామని, తాడిపత్రి వాసులు తమపై అభిమానం ఎంతుందో ఇక్కడ నిర్ధారణ అయిందన్నారు. పెద్దవడుగూరు మండలంలో సాగునీటి సమస్యలు తలెత్తకుండా ఎంపిగా ఎన్నికయ్యే అంబికా లక్ష్మినారాయణ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మా వాటా నీరు మా ప్రాంత రైతులకు వచ్చే విధంగాచూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతపురం టిడిపి లోక్ సభ అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ మాట్లాడుతూ.. తాను ఎంపిగా ఎన్నికైన తర్వాత తాడిపత్రి నియోజకవర్గానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానని, ఎంపి నిధుల్లో ప్రాధాన్యత ఇస్తానన్నారు. వైసీపీ హయాంలో జెసి కుటుంబాన్ని ఆర్థికంగా దెబ్బతినే విధంగా కక్ష సాధింపు చర్యలు చేపట్టిందన్నారు. జెసి కుటుంబానికి అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి కార్యకర్త, నాయకుడు సైనికుల్లా పోరాడాలని ఎక్కడి అక్కడ గ్రామాల్లో ప్రజలకు తెలియజెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పకడ్బంధీగా తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్

- జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

**అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సాధారణ ఎన్నికలు-2024లో భాగంగా తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్‌కుమార్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, డిఆర్‌ఒ జి.రామకృష్ణారెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈవిఎంలు, వివిధ ప్యాట్స్‌ల ర్యాండమైజేషన్ ప్రక్రియను ఇప్పటికే నిర్వహించడం జరిగిందన్నారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి 18 మంది అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేస్తుండగా, అదనంగా మరో బ్యాలెట్ యూనిట్ అవసరమయ్యాయన్నారు. తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గంలో సాధారణ ఎన్నికల కోసం 274 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా ఇప్పటికి 331 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు 16 మంది కంటే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీ చేస్తుండడంతో తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి 20 శాతం అదనంగా 329 బ్యాలెట్ యూనిట్లను కేటాయిస్తూ మంగళవారం ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించడం జరిగిందన్నారు. మొత్తం తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గానికి 660 బ్యాలెట్ యూనిట్లను కేటాయించడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రక్రియను నిర్వహించడం జరిగిందన్నారు. ఈవిఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ బ్యాలెట్ ర్యాండమైజేఫషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, నోడల్ అధికారులు నరసింహారావు, ప్రభాకర్‌రావు, వైసిపి ప్రతినిధులు శ్రీనివాసులు, బషీర్‌అహ్మాద్, టిడిపి ప్రతినిధి చెరుకుతోట పవన్‌కుమార్, బిఎస్‌పి ప్రతినిధి అంజయ్య, కాంగ్రెస్ ప్రతినిధి షేక్‌ఇమామ్‌వలి, బిజెపి ప్రతినిధి ఈశ్వరప్రసాద్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి షేక్‌మసూద్‌వలి, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను.. అభివృద్ధి చేసి మీ హృదయాల్లో నిలిచిపోతా..

**- ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని**

శెట్టూరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిన్నంపల్లి బొచ్చే హళ్లి లింగదీర్ల పల్లి కైరేవు చెర్లోపల్లి మాలనాయ కనహళ్లి (మాలేవల్లి) ఎర్రబోరుపల్లి కంబాల పల్లి లక్ష్మంపల్లి గ్రామాల లో ఎన్నికల ప్రచారం లో భాగంగారోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు,గ్రామస్తులు భారీ ఎత్తున డప్పు వాయిద్యాలతో చెక్క భజనతో పూల వర్షం కురిపించి ఘజమాలతో ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా అమిలినేని మాట్లాడుతూ.. నామీద ఈ ప్రాంత ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు అభివృద్ధి చేసి చూపిస్తా, నేను అభివృద్ధి చేయడానికి వచ్చా అంతే తప్ప ఇక్కడ అక్రమాలు, దందాలు చేయడానికి రాలేదన్నారు. అభివృద్ధి చేసి చిరస్థాయిగా మీ హృదయాల్లో నిలుస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, శెట్టూరు మండల కన్వీనర్ తిప్పేస్వామి, మాజీ మండల కన్వీనర్ గురు ప్రసాద్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి, జనసేన మండల అధ్యక్షులు రామలింగా, మండల తెలుగు యువత నాయకులు ఖాదర్‌వలి, మాజీ సర్పంచు మరిస్వామి, సోమనాథ్, వీరుపాక్షి, వీరభద్ర, బొజ్జప్ప, లేపాక్షి, ప్రభాకర్, కర్రీయప్ప, లక్ష్మణ్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలసి కట్టుగా తెలుగుదేశం పార్టీకి మద్దతివ్వండి

**- తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని**

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



కార్యక్రమంలోని దృశ్యం

కళ్యాణదుర్గం మున్సిపాలిటీ ఎస్టీ కాలనీ వాసులను కలసి కళ్యాణదుర్గం తెలుగుదేశం, బిజెపి జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలనేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎస్టీలకు ఉన్న అనేక పథకాలను రద్దు చేసాడని, తిరిగి తెలుగుదేశం పార్టీ, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయితే ఎస్టీలకు ఎస్టీ కార్పోరేషన్ ద్వారా అందే పథకాలు యదవిధిగా కొనసాగిస్తామని, కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించి కాలనీ వాసులకు ఇబ్బందిలేకుండా చూస్తామని, మీకు ఏ సమస్యలు ఉ న్నా నేను ఇక్కడే అందుబాటులో ఉంటానని ఎప్పుడైనా వచ్చి కలవ వచ్చని తెలిపారు. కార్యక్మంలో మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా దళిత నాయకుల చేరిక

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



పార్టీలో చేరుతున్న దళిత నాయకులు

కంబదూరు మండలం జెక్కిరెడ్డిపల్లి, కంబదూరు మండల కేంద్రానికి చెందిన దళిత నాయకులు లక్ష్మినారాయణ, నాగరాజు, గంగాధర్‌లు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుకు మద్దతుగా అమిలినేని సురేంద్రబాబు తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి సమక్షంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజావేదిక వద్ద పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలో చేరారు. చేరిన వారిని సాదరంగా ఆహ్వానించి అమిలినేని యశ్వంత్ చౌదరి. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శివన్న, మండల నాయకులు పాల్గొన్నారు.

## సురేంద్రబాబు రోడ్డుషోను విజయవంతం చేయండి - శ్రీరాములు

బ్రహ్మసముద్రం ఏప్రిల్ 30 ప్రభాతవార్త,

మండంలోని గుండిగానిపల్లిలో ఉదయం 8 గంటలకు ఉమ్మడి ఎంయల్ఏ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుగారి రోడ్డుషా మెదలై పోలేపల్లి, భైరవానితిప్ప, కపటనింగనపల్లి, పొబ్బర్లపల్లి ,శరణప్పమఠం, గొల్లలదొడ్డి, పడమటి కోడిపల్లి, ఎరడికెర, మామదూరు, పాలవెంకటాపురం, సంతే కొండాపురం, సుగేపల్లి గ్రామాలలో అమిలినేని సురేంద్రబాబుగారు ఎన్నికల సందర్భంగా రోడ్డుషోలో ప్రచారం నిర్వహించనున్నట్టు ఈ కార్యక్రమంకు మండంలోని నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశంపార్టీ మండల కన్వినర శ్రీరాములు తెలిపారు.

## కంబదూరులో విషాదం



మృతి చెందిన ప్రణీత

**- ఈతకు వెళ్లి అమ్మాయి మృతి**

కంబదూరు, ఏప్రిల్ 30, ప్రభాతవార్త:

ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రణీత(13) అనే అమ్మాయి బావిలో పడి నీటి మునిగి మృతి చెందిన ఘటన మంగళవారం కంబదూరు మండల కేంద్రంలో చోటు చేసుకోంది. ఈ ఘటనతో గ్రామంలో విషాధ ఛాయలు నెలకొన్నాయి. మృత దేహం ఎదుట అమ్మాయి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ గుండేలు బాదుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సరదాగా ఈతకు వెళ్లి కాలు జారి పడడంతోనే అమ్మాయి మృతి చెందినట్లు అమ్మాయి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు అంజనేయులు తెలిపారు.

## ఇంటింటికి పింఛన్ పంపిణి

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ అల్లా బకాష్

మండలంలోని అన్ని గ్రామల లో పింఛన్ పంపిణి కార్యక్రమాన్ని చేపట్టాలని యంపిడిఓ అల్లా బకాష్ పేర్కొన్నారు. మంగళవారం కార్యాలయంలో పంచాయితీ కార్యద్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యంపిడిఓ మాట్లాడుతూ మండలంలో 15 పంచాయితీలలో5394మంది పంచన్ దారులకు గాను 4099 మందికి ఖతలో నగదును చేసినట్లు తెలిపారు. మిగిలిన 1295 మందికి ఇంటి వద్ద పింఛన్ పంపిణి కార్యక్రమని చేపట్టినట్లు అయన తెలిపారు. 4099 మంది లబ్దిదారులకు ఒకటవ తేది నండి నగదును వారి ఖతలో నగదును జమా చేస్తామాన్నరు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు వేణుగోపాల్‌రెడ్డి, భీమేష్, బసవరాజు, కొల్లప్ప, యల్లక్క, శ్రీదేవి, శోభ. అశోక్ కుమార్, హేమాంత్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

లేపాక్షి, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



కౌంటింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

మండలంలోని నాయంనపల్లి క్రాస్ సమీపంలో వున్న అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు పరిశీలించారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురోకుండా అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా ఏప నియోజకవర్గం ఈవిఎంలను ఏ గదుల్లో భద్రపరచాలో అధికారులకు వివరించారు. కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేకకుమార్, సబ్ కలెక్టర్ అపూర్వభారత్, తదితరులు వున్నారు.

## ఆంధ్రప్రదేశ్ దిశ దశ మార్చే మ్యానిఫెస్టో... కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:



విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ

అరాచక జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దశదిశను మార్చే విధంగా తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి మ్యానిఫెస్టో ప్రకటించిందని మాజీ మంత్రి, రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కూటమి మ్యానిఫెస్టో అన్ని వర్గా ప్రజలకు భరోసాను ఇవ్వడంతో పాటు ఆంధ్రప్రదేశ్ ఉజ్వల భవిష్యత్తు దిశగా ముందుకు సాగడానికి అనేక అంశాలను పొందుపరిచారన్నారు. ఈ మ్యానిఫెస్టోలో తెలుగుదేశం ఇప్పటికే ప్రకటించిన సూపర్‌సిక్స్ హామీలను పునరావృతం చేస్తూ మర్ని బిసి డిక్లరేషన్‌లో పేర్కొన్న 50సంవత్సరాలకే ఫించన్, మైనార్టీలకు, దళితులకు రూ.4వేలు ఫించన్ ఇచ్చే దాన్ని మ్యానిఫెస్టోలో చేర్చడం జరిగిందన్నారు. ఏటా 4లక్షల ఉద్యోగాలు ఇస్తూ ఐదు సంవత్సరాలకు గాను 20లక్షల ఉద్యోగాలను అందిస్తూ యువత సంక్షేమానికి పెద్ద వేవామన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ నియామకాలు చేయడంతో పాటు తొలియేడాదే తొలి సంతకంతోనే చంద్రబాబు ముఖ్య మంత్రిగాగానే మెగా డిఎస్సీని విడుదల చేస్తామని హామీ ఇచ్చామన్నారు. పోలవరంను పూర్తిచేయడంతో పాటు, నదుల అనుసందానానికి ప్రాధాన్యం ఇస్తూ రాయలసీమ, ఉత్తరాంధ్ర వెనుకబడిన ప్రాంతాల్లో అర్ధాంతంగా ఆగిపోయిన సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి పెద్దపీట వేస్తామని, అధిర ప్రాధాన్యత ఇచ్చి వ్యవసాయంను బ్రతికించి మరింత భలం చేకూర్చడానికి కృషిచేస్తామన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా కాకుండా కియా, ఇసిజీలాంటి పరిశ్రమల స్థాపకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ మ్యానిపెస్టో అన్ని వర్గాల ప్రజలను ఉజ్వల భవిష్యత్తుకు తీసుకుపోయే విధంగా ఉందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబునాయుడు నాయకత్వంలో సుపరిపాలన రాబోతోందడానికి ఈ మ్యానిఫెస్టోనో సాక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

డి.హీరేహాళ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:




ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి ఎన్నికలపై అవగాహన..

మే నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం డి.హీరేహాళ్ మండలంలోని నాగలాపురం, సోమలాపురం గ్రామాల్లో ప్రజలతో గ్రామసభలు నిర్వహించి ఎన్నికల నియమావళి, ప్రశాంత వాతావరణంలో జరగాల్సిన ఎన్నికలు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళి ఉల్లంగించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఎన్నికల ముగిసేదాక అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, గొడవలకు కారకులైనా వారిని ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఈ సందర్భంగా గ్రామ సభల్లో సూచించారు. అనంతరం ఆయన తన సిబ్బంది, బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి ఆయా గ్రామాల్లోన్ల ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించి గ్రామాల్లో ప్రశాంత వాతావరణంకు నాంది పలికారు.

## వైసీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డిని గెలిపించండి

**- జోనల్ ఇన్‌చార్జ్ ప్రణాయ్‌రెడ్డి**

బెలుగుప్ప, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

త్వరలో జరిగే ఎన్నికల్లో భాగంగా వైసీపీ అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డిని ఓటు వేసి గెలిపించి ఆదరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని గంగవరం గ్రామంలో మంగళవారం రోడ్‌షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజలు మనుషుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దన్న త్రిలోక్‌నాథ్‌రెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు చిన్న మచ్చన్న సింగిల్ విండో అధ్యక్షులు బి.శివలింగప్ప, జి.శ్రీనివాసులు, ఎంపిటిసి ప్రసాద్, సర్పంచు రోజా పురుషోత్తం రమేష్, పెద్దన్న, నాయకులు పాతన్న, బాబురెడ్డి, వైసీపీ నాయకులు, నంజుండప్ప, రాము, నర్సింహప్ప, రామాంజినేయులు, దశరథరాములు, గుడిసేరవి, చెన్న వీర జలీల్ రఘు సునీల్, హనుమంతరాయుడు గంగన్న, ఓ బులేసు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పదవీ విరమణ సన్మాన సభ

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



పదవీ విరమణ పొందిన వారిని సన్మానిస్తున్న దృశ్యం

కళాశాల ప్రిన్సిపాల్ జయరామిరెడ్డి అధ్యక్షతన పదవి విరమణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ.. హరిచంద్ర, ఇదే కళ్యాణదుర్గంలో జూనియర్ కళాశాలలో పౌర శాస్త్ర అధ్యాపకుడిగా పని చేశారు. మరలా ఇదే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పదవి విరమణ చేశారు. తన అధ్యాపక వృత్తి దాదాపు 37 సంవత్సరాలు ఎంతో హుందాగా విద్యార్థులకు చదువుతోపాటు, సేవా కార్యక్రమాలు కూడా చేశాడు. కళాశాల అధ్యాపకులు ప్రతి ఒక్కరూ తనతో ఉన్నవారు పరిచయాన్ని సందర్భంగా తెలియజేశారు. ప్రస్తుత అధ్యాపకుడు హరిచంద్ర శిష్యుడైన శ్రీధర్ అర్థశాస్త్ర అధ్యాపకుడు ఈ సందర్భంగా గురువు గురించికొన్ని విషయాలను ప్రస్తావించాడు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శేషయ్య, శ్యాం ప్రసాద్, సూర్యనాగిరెడ్డి, శిష్యులు జూనియర్ కళాశాల అధ్యాపకుడు చిక్కబొమ్మప్ప, స్కూల్ అసిస్టెంట్ తిప్పేస్వామి, మంజుసాయి రాఘవ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య పరిష్కారంకు ప్రాధాన్యత





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ రఘునాథ్, తాగునీటి సమస్య పై ఆర్డబ్ల్యుఎస్ జేఈని నిలదీస్తున్న ఎంపిటిసి

డి.హీరేహాళ్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

మండలంలో ప్రజలు తాగునీటటి సమస్యను ఎదుర్కో కుండా ప్రత్యామ్న య చర్యలు చేపట్టి పరిష్కారంకు ప్రాధా న్యత ఇవ్వాలని ఎంపిడిఓ జి.రఘు నాథ్ పిలుపునిచ్చారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యంలో ఎంపిడిఓ, వైస్ ఎంపిపి బళ్లారి లింగయ్య అధ్యక్షత న మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 16పంచాయితీల పరిధిలో ప్రజలు తాగునీటటి ఇబ్బందుల ను ఎదుర్కోకుండా ప్రత్యమ్నాయంగా ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేసి ప్రజల దాహార్తిని తీర్చాల్సిన అవసరం ఎతైనా ఉందని ఆయన అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచిం చారు. సచివాలయ సిబ్బంది, ఆయాపంచాయితీల సర్పంచులు గ్రామాల్లో తాగునీటి సమస్యను వెంటనే తమ దృష్టికి తెస్తే సమాలోచనలతో సమస్యను పరిష్కరించుకొని ఇబ్బందులను తొలగిద్దామని ఆయన తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నియమావళి అమలులోఉన్నందున కొత్తఅభివృద్ధి పనులకు ఎలాంటితీర్మానాలు తీసుకోకుండదని అందుబాటులో ఉన్న వనరులతోనే సమస్యల పరిష్కారానికి శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని ఆయన సమావేశంలో సభ్యులకు వివరించారు. సమావేశంలో మురడి ఎంపిటిసి గంగాధర మాట్లాడుతూ మండల పరిధిలోని మురడి గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ నిధులతో కొత్త బోరు బాబు తవ్వించి ఆ నీటిని పెత్తందాలకు సరఫరాచేశారని ఆయన ఆర్‌డబ్ల్యుఎస్ జేఈని నిలదీశారు. నల్లదిబ్బలో తీవ్రత అధికంగా ఉన్నందున పైపులైన్ ద్వారా తాగునీటిని సరఫరా చేయడం జరిగిందని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ సమాధానం ఇచ్చారు. మల్లికేతి గ్రామానికి చెందిన రైతు గోవిందు మహాత్మాగాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కొబ్బెర, దానిమ్మ చెట్లు పెంపకం చేపట్టడం జరిగిందని ఉపాధి హామీ నుండి మొక్కల పెంపకం, సంరక్షణ తదితర వాటికి సంబందించిన నిధులు ఇప్పటికి తనకు మంజూరు కాలేదని సమూవేశంలో ఉపాధి హామీ ఏపీఓను నిలదీశారు. త్వరలోనే బిల్లు మంజూరు చేసి సమస్యలు పరిష్కారానికి ఉపాధి హామీ పథకం ఏపీఓ రైతుకు సమాధానం ఇచ్చారు. ఈ సమావేశానికి పలువురు ఎంపిటిసిలు, పలువురు సర్పంచులు, పాలనాధికారి బలరామరావు, ఈఓపిఆర్‌డి నాగభూషనం, వైద్యాధికారులు నాజనీన్, జస్వంత్, ఏఓ కిషోర్‌కుమార్‌రెడ్డి, పిఆర్‌జేఈ లక్ష్మినారాయణ, ఎంపిహెచ్ఈఓ రాజశేఖర్, సూపర్‌వైజర్లు జి.శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారభేరి మోగించిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

**-పెద్దసంఖ్యలో తరలివచ్చిన పార్టీ శ్రేణులు**

హిందూపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కురుబ దీపిక మంగళవారం సాయంత్రం పట్టణంలో ఎన్నికల ప్రచారభేరి మోగించారు. స్థానిక చిన్న మార్కెట్ సర్కిల్ నుండి ప్రచారం చేపట్టారు. దీపిక భర్త వైసిపి నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే గని, మధుమతిరెడ్డి, జెసిఎస్ జిల్లా కన్వీనర్ మారుతిరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, మార్కెట్‌యార్డు ఆర్‌కె ఖలీల్, శ్రీపేటా వేంకటరమణస్వామి దేవాలయం కమిటీ చైర్మన్ భగీరథనవీన్, తదితరులు పెద్దసంఖ్యలో వెంట నడిచారు. ప్రతి షాపుకు స్వయంగా వెళ్లి ఆమె వైసిపి మేనిఫెస్టో కరపత్రాలను అందించి ఓటు అభ్యర్థించారు. స్థానికంగా వుండే తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని కోరారు. పార్టీ కార్యకర్తలు జెండాలు చేతపట్టుకుని జై జగన్ అంటూ నినాదాలతో ఆ ప్రాంతం హోరెత్తించారు. మెయిన్‌బజార్, గాంధీచౌక్, పెనుకొండ రోడ్డు మీదుగా ప్రచారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రశాంత్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు మన్సూర్, స్థానిక కౌన్సిలర్ వెంకట నాగేంద్రబాబు, శేషాపురం సోమశేఖర్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్ దాదు, ఇతర కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సప్తపది, నవ సంకల్పాలతో అభివృద్ధి

**-మోడి, అమిత్‌షాలతో నిధులు తెచ్చి బంగారు పురం చేస్తా**

**-స్వామి పరిపూర్ణానంద**

హిందూపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న స్వామి

హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం అభివృద్ధికి సప్తపది, నవసంకల్పాల పేరుతో రూపొందించిన మేనిఫెస్టోను అమలు చేసి ఏపిలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని స్వతంత్ర అభ్యర్థి స్వామి పరిపూర్ణానంద ప్రకటించారు. స్థానిక స్వామి కార్యాలయంలో మంగళవారం ఉదయం మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అగ్గిపెట్టను ఎన్నికల గుర్తు రిటర్నింగ్ అధికారి కేటాయించారు. ఈ సందర్భంగా గుర్తును ప్రచారం చేస్తూ మేనిఫెస్టోలోని అంశాలను క్షేత్రస్థాయిలో ప్రజల వద్దకు తీసుకెళ్లేందుకు మీడియా సహకరించాలని కోరారు. 40 ఏళ్ల కిందట మహా నాయకుడు ఎన్‌టిఆర్ కాషాయం ధరించి పార్టీపెట్టారని, తాను కూడా కాషాయంతో హిందూపురం రాజకీయాల్లో అడుగు పెట్టానన్నారు. తన తల్లి, దైవం ఆశీస్సులతో హిందూపురం అభివృద్ధికి ఓటువేసి ప్రతిజ్ఞ చేస్తున్నానన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలతో ప్రత్యేకంగా నిధులు తీసుకరాగలననే ఆత్మ విశ్వాసం తనకుందన్నారు. అగ్గిపెట్టె అంటే తుప్పును వదిలించే నిప్పు అని అభివర్ణించారు. సప్తపది మేనిఫెస్టో అంశాలను వివరిస్తూ గుడ్డం కోనేరు గణేష సరోవరం చేయడం, హిందూపురంలో జూనియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు కృషి చేయడం, జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడం, నేత కార్మికులకు చేయూతనివ్వడం, సుందరమైన హిందూపురంగా తీర్చిదిద్దడం, లేపాక్షి ఆలయాన్ని పర్యాటక కేంద్రంగా, లేపాక్షి నాలెడ్జ్ సిటీ హబ్‌తో ఉద్యోగాల కల్పన చేస్తామని వెల్లడించారు. వీటితో పాటు నవసంకల్పాల్లో భాగంగా ఇంటింటికి శివగంగ పేరుతో తాగునీరు, పారదర్శకపాలన, వ్యాపారుల శ్రేయస్సు, సహాయ భృతి, కుల మతాల మధ్య ఐక్యత, సంధ్య గురుకులాలు, గో గ్రామం, నైపుణ్యాభివృద్ధి, పారిశ్రామిక అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల్లో ఓటు వేసేందుకు తాను ఎవరికి డబ్బులు ఇవ్వని చెప్పారు. రాజకీయ పార్టీల నుండి ఓటుకు 2 వేలు తీసుకుంటే ఐదేళ్లలో దాని విలువ రోజుకు ఎంతో తెలుసుకోవాలని హితవు చెప్పారు. బుధవారం నుండి ఎన్నికల ప్రచారం ప్రాంభిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో వీరస్వామి, గోపి, స్టూడియో ప్రసాద్, నరేష్, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటీ సెట్‌కు దరఖాస్తు చేసుకోండి...

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త:

పదవతరగతి విద్యర్థులు 500 మార్కుపైన సాదిచింన విద్యర్థులు అర్డిటీ సెట్‌కు దరకాస్తు చేసుకోవాలని అర్టిటీ ఎటీఎల్ పుల్లరెడ్డి మంగళవారం ఒక పత్రకటనలో తెలిపారు. రూరల్, పట్టణ ప్రంతలలోని యసి యస్ట్ బిసి ఓసి విద్యార్థులు స్టడి సర్టిపికెట్ తోపాటు మార్కలిస్టును జతచేసి ఈనెల మే 4వ తేదివరకు ఉదయం 10గంటలనుండి 5గంటలవరకు దరకాస్తు చేసుకోవ్వలన్నారు. ఈ అవకాషని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవ్వలన్నారు.

## మీ ఆడబిడ్డను ఆశీర్వదించండి

**టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి**

పుట్టపర్తి టౌన్ 30 ప్రభాతవార్త



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న పల్లె సింధూరరెడ్డి

మీ ఆడ బిడ్డగా మీ ఇంటికి వచ్చాను నన్ను ఆశీర్వదించండి సైకిల్ కి ఓటు వేసి గెలిపించండి అంటూ టిడిపి అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మంగళవారం పట్టణంలోని గోకులం 11,12 మున్సిపల్ వార్డులలో సాయంత్రం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మ్యానిఫ్యాస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. పల్లె సింధూరరెడ్డి ఆయా వార్డులలో మహిళలు నీరాజనం పలికారు. మాజి మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి కోడలైన సింధూరాని మహిళలు ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా అభ్యర్థి సింధూర మాట్లాడుతూ నన్ను మీ ఆడ బిడ్డగా ఆహ్వానించినందుకు సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రం అప్పుల పాలైందని జగన్ పాలన వల్ల మరో 20 ఏళ్లు రాష్ట్రం వెనకబడిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మహిళలకు, రైతులకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు, ఇలా అన్ని వర్గాల అభివృద్ధి కూటమి పాలనతో సాధ్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, యువనాయకులు రామ్‌లక్ష్మన్‌లు, మాజి జడ్పిటిసి చెన్నకేశవులు, మాజి మున్సిపల్ చైర్మెన్ బెస్త చలపతి, మాజి పుడా చైర్మెన్ సుధాకర్ నాయుడు, నాయకులు మహమ్మద్ రఫి, గూగుడు ఓబులేసు, కౌన్సిలర్ వెంకటరమణమ్మ, రాజశేఖర్‌యాదవ్, ప్రభాకర్, దయ్యాల ఉమాపతి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం

గోరంట్ల ఏప్రిల్ 30 ప్రభాతవార్త



సీజ్ చేసిన మద్యంను చూపుతున్న పోలీసులు

మండలంలోని పాలసముద్రం బెంగ ళూరు -హైదరాబాద్ జాతీయ రహదారిలో మంగళవారం భారీ గా మద్యం స్వాదీనం చేసుకొని రెండు కార్లు సీజ్ చేసినట్లు సిఐ సుబ్బారాయుడు తెలిపారు. సిఐ తెలిపిన వివరాల మేరకు సత్యసాయి జిల్లా ఎస్సి ఎస్వి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పెనుకొండ డిఎస్పి బాజిజాన్ సైదా పర్యవేక్షణలో సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జరుగుతున్న తనిఖీలలో భాగంగా పాలసముద్రం క్రాస్‌లోని జాతీయ రహదారిలో మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా బెంగుళూరు వైపు నుండి బోయ మాధవ (31) రుద్రంపేట అనంతపురం చెందిన కెఏ 01 ఏజీ2670 గల ఇతియోస్ కారులో కర్ణాటక రాష్ట్రం నుండి హైవార్డ్స్ చిర్స్ విక్సీ 20 బాక్సులలో ఒక్కొక్క అట్ట బాక్సులలో 9690 ఎంఎల్ గల 1920 మద్యం టెట్రా ప్యాకెట్‌లను మరియు పామిడి మండలం ఎద్దుల పల్లికి చెందిన శేఖర్ ఎపి 02 సిహెచ్ 6347 గల టాటా ఇండిగో రెండు కార్లలో కర్ణాటక రాష్ట్రానికి చెందిన 21 బాక్సులలో 1920 మద్యం టెట్రా ప్యాకెట్‌లను తరలిస్తుండగా పట్టుకోని బోయ మాధవను అరెస్తు చేయడం జరిగిందని అయితే పామిడి మండలం ఎద్దుల పల్లి కి చెందిన శేఖర్‌కారును ఆపి తప్పించుకోని పారీపోయినట్లు తెలిపారు. రెండు కార్లను మద్యంను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గుంతకల్లులో గుమ్మనూరుకు ఎదురుగాలి

**మొదటిపేజీ తరువాయి...** కొత్రికే మధుసూధన్ గుప్తా స్వగృహంలో కలిసిన విషయం విధితమే. ఫోటోలు దిగి నేతలు కలిశామని ప్రచారం చేసుకుంటున్నారని ఆరోప ణలు ఉన్నాయి. టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం వాల్మీకులకే ప్రాధాన్యత ఇస్తున్నారని మిగతా సామాజిక వర్గం వారిని కలుపుకో వడం లేదని కొందరి వాదన.. అయితే వాల్మీకులను కూడా పట్టిం చుకోలేదని మరికొందరి వాదన. పామిడి మండలం గజరాం పల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నేత పెరుమాళ్ల జీవానందరెడ్డి వైసీపీ నాయకులు దౌర్జన్యాలను వ్యతిరేకించి పోరాడి నాయకుడిగా గుర్తింపు ఉంది. పేద ప్రజలకు సేవకుడై ప్రత్యక్ష పరోక్షంగా 2వేల కుటుంబాలకి వాల్మీ గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీలో ఉపాధి కల్పిస్తూ వైసీపీ ప్రభుత్వంలో గజరాంపల్లి టిడిపి ఎంపిటిసి అభ్యర్థిని అంతటి ఫోటీ లో కూడా దరిదాపుగా అరకోటి ఖర్చు పెట్టి గెలిపించుకొని పామిడి లో టిడిపి ఉందని నిరూపించిన వ్యక్తి పెరుమాళ్ల జీవానందరెడ్డి.. అయితే ప్రస్తుతం గుమ్మనూరు జాయరాం అరాచకాలు నచ్చక వారి కమ్యునిటీకే ప్రాధాన్యత ఇవ్వడంతో గజరాంపల్లి తెలుగుదేశం ఎంపిపి అభ్యర్థి దివాకర్‌తోపాటు 80 కుటుంబాలు వైసీపీలోకి చేరాయి. పామిడి మండలం దేవరపల్లి గ్రామంలో 10 మంది వైసీపీలో నుంచి టిడిపిలో చేరితే గుమ్మనూరు జయరాం వందల కుటుంబాలు చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. వైసిపి నాయకులు.

**గుమ్మనూరు కుటుంబ సభ్యులకే ప్రాధాన్యత :**

పామిడి మండలం గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ పామిడి మండల పరిధిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే కొంత మంది సీనియర్లను పక్కనపెట్ట కొంత మంది చెపి న వారిని కలవడంపై ఎన్నో ఏళ్లుగా టిడిపిలోనే ఉన్న నాయకులు, కార్యకర్తలు దూరంగా ఉంటున్నారు. గుత్తిలో ఇన్‌చార్జ్‌గా ఉన్న గుమ్మనూరు నారాయణ పార్టీ క్రియాశీల కార్యకర్తలను పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. రాబోవు రోజుల్లో గుమ్మనూరు కుటుంబ సభ్యులను గుంతకల్లు ఆలూరు తిరిగేకే సరిపోతుందని అభిప్రాయం ఉంది. పగులు ప్రచారం రాత్రి నివాసం అన్న విధంగా.. వీరి ప్రవర్తనపై ప్రజలు విశ్వాసం కోల్పోతున్నారు. రేపటి రోజున కూడా వీరిని కలవాలంటే గుంతకల్ టు ఆలూరు టికెట్ తప్పదా అన్న ఆలోచనలు గుంతకల్ తెలుగు తమ్ముళ్ల ఆవేదన. గుంతకల్లులో గుమ్మనూరు జయరాం గెలిచేది కష్టమేనని, ఇప్పటికే జయరాంకి ఎదురుగాలి భారీ స్థాయిలో ఉందని ప్రజలు బహిరంగంగా చర్చించు కుంటున్నారు.

## శిశు సంరక్షణలో ఉన్న ఇద్దరు చిన్నారులు



శిశు గృహంలో సంరక్షణలో ఉన్న చిన్నారులు

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

ఇద్దరు చిన్నారులు ఒక అబ్బాయి (2 నెలలు), ఒక అమ్మాయి (ఒక నెల 10 రోజులు) అనంతపురం శిశు గృ హంలో సంరక్షణ కొరకై ఉంచడ మైంది. కావున సంబంధిత తల్లిదండ్రు లు లేదా రక్త సంబంధీకులు పైన కనబర్చిన అబ్బాయి/అమ్మాయిని తీసుకొనుటకు తగిన ఆధారాలతో ప్ర కటించిన నాటి నుంచి 30 రోజుల్లోపు జిల్లా మహిళా, శిశు అభివృద్ధి సంస్థ జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారిత అధికారి ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## టీచర్ కరణం హరికృష్ణ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలి

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

తన అభిప్రాయం చెప్పినందుకు ఫోర్టో చైర్మన్ నవ్యాంధ్ర టీచర్స్ అసోషి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కరణం హరికృష్ణను సస్పెన్షన్ చేయడం సరికాదని వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని జిల్లా ఫోర్టో చైర్మన్ ఎం. లక్ష్మినారాయణ, సెక్రెటరీ జనరల్ వెంకటనారాయణరెడ్డి, రాష్ట్ర ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, టిటిడబ్ల్యూఏ రాష్ట్ర అధ్యక్షులు పెద్దన్న, బిసిటుయు రాష్ట్ర అధ్యక్షులు బీరప్ప, కెటిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈరాలప్ప, ఎస్ఎల్‌టిపి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వై.ఆదిశేషయ్య, వేణుగోపాల్, ఎన్‌టి ఎ జిల్లా అధ్యక్షులు పివి.శ్రీనివాసులు, బిసిటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శివమూర్తి, కిష్టప్ప, టిటిడబ్ల్యూటిపి జిల్లా అధ్యక్షులు వెంకటేష్, జి.యుఎస్ అధ్యక్ష, కార్యదర్శులు గుజ్జల శివయ్య, డెగావత్ రవీంద్రనాథ్, ఏపిఎస్ఇఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శి కేశవ్, శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఇది ఆర్టికల్ 19 భావప్రకటన స్వేచ్ఛను హరించ డమేనని, మానవ హక్కుల ఉల్లంఘనేనని తెలిపారు.

## జిల్లా వ్యాప్తగా విస్తృతంగా వాహనాల తనిఖీలు



వాహనాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఏప్రిల్ 30 ప్రభాతవార్త ప్రతినిధి

జిల్లాఎస్పీ అమిత్ బర్దర్ ఆదే శాలమేరకు డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, సిబ్బంది కేంద్ర సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి విస్తృ తంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అక్రమాలకు తావు లేకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు నిర్వహి ంచాలని జిల్లా పోలీసులు సంకల్పించారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీల లో చర్యలు తీసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని వెళ్ల రాదని సూచిస్తున్నారు. ఎవరైనా అత్యవసరంగా డబ్బులు తీసుకొని వెళ్తే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని తెలియజేస్తున్నారు.

## అనంతపురంలో సుజిత్ సోమసుందర్ ఎన్‌సిఏ అండర్-15 బాలికల శిబిరం సందర్శన - ఏడిసిఏ సెక్రటరీ మధు ఆచారి



మాంచో ఫెర్రర్‌ను కలసిన దృశ్యం



మహిళా క్రికెటర్లకు సూచలను ఇస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్,ఏప్రిల్ 30,ప్రభాతవార్త: అనంతపురంలో జరుగుతున్న ఎన్‌సిఏ అండర్-15 టీమ్ కోచింగ్ క్యాంప్‌ను చూసేందుకు ఎన్‌సిఏ ఎడ్యుకేషన్ హెడ్ మరియు మాజి ఇండియా క్రికెట ర్ సుజిత్ సోమసుందర్ అనంత పురం స్పోర్ట్స్ విలేజిని సందర్శిం చారు.అతను ప్లేయర్స్ మరియు సపోర్టింగ్ స్టాఫ్‌తో ఇంటరాక్ట్ అయ్యారు.మ్యాచ్ ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలో వివరిం చారు.గేమ్ లో వారి మానసిక నైపుణ్యాలను పెంపోందిచడానికి బాలికలకు ఫిస్కాలజీ క్లాసులు ఉన్నాయి.అతను ఫిట్‌నెస్ సెషన్‌లను చూశాడు.ఏసిఏ, ఆర్డిటీ మరియు ఏడిసిఏ కలసి శిబిరాన్ని చాలా చక్కగా నిర్వహించాయని, శిబిరంలో బస, ఆహారం ఇతర సౌకర్యాలను ఆయన పరిశీలించారు.అనంతరం స్పోర్ట్స్ విలేజీ లో ఎన్‌సిఏ క్యాంపులను నిర్వహిస్తున్నందుకు ఆర్డిటీ ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫేర్రర్‌ను ఆయన కలిశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిటీ డైరెక్టర్ పి.శాయి కృష్ణ,ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి,మాజీ ఫస్ట్ క్లాస్ క్రికెటర్ కెఎస్ షహబుద్దీన్‌ను పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనల మేరకే పింఛన్లపంపిణీ - ఎంపిడిఓ బివి.రమణ



ఎంపిడిఓ బివి.రమణ

శింగనమల, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

సాధారణ ఎన్నికలు 2024 ఎ న్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రతినెలా పంపిణీ చేసే పింఛన్లు నిబంధనల మేరకే పంపిణీ చేస్తామని ఎంపిడిఓ బివి.రమణ తెలిపారు. మంగళవారం ఆయన పత్రికా ప్రకటన విడు దల చేస్తూ మండల వ్యాప్తంగా పింఛన్లపంపిణీ కార్యక్రమం మే 1వ తేది నుంచి ప్రారంభమవుతుంది. ప్రస్తుతం రెండు పద్దతుల ద్వారా పంపిణీ చేస్తామని మొదటి డిబిటి అనగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాకు పింఛన్లడబ్బు పంపినీ చేయడం, ఆధార్‌కార్డుకు లింకైన బ్యాంకు ఖాతాలకు డబ్బు నేరుగా జమా, లబ్దిదారు లంతా మే 1వ తేదిన బ్యాంకులకు సెలవు దినం కాబట్టి రెండో తేది నుంచి తమ అకౌంట్లు నుంచి పింఛన్ డబ్బు తీసుకోవచ్చ న్నారు. రెండో పద్దతి ఇంటికి వెళ్లి పింఛన్ డబ్బు పంచడం, వికలాం గులైన వారు, ఇంటి నుంచి బయటికి రానివారు. పూర్తి కురువృద్దులు మొదలగు వారికి సచివాలయ సిబ్బంది, లబ్దిదారుల ఇంటికి వెళ్లి మే 1వ తేది నుంచి పంపిణీ చేస్తారని, ఈ పంపిణీ కార్యక్రమం మే 5వ తేది వరకు జరుగుతుందన్నారు. కనుక లబ్ది దారులు ఎవరూ తొందరపడి సచివాలయం వద్దకురా వాల్సి న అవసరం లేదని, వీరందరికీ 30వ తేదిన లబ్దిదారుల లిస్టను గ్రామాల్లో ప్రదర్శించమని పంచాయితీ కార్యదర్శిలకు తెలిపినట్లు ఆయన తెలిపారు. మండ లంలో మొత్తం పింఛన్లు 6,539 మండలంలో మొత్తం పింఛన్ల డ బ్బు 1,97,71,500 డిబిటి ద్వారా బదిలీ చేయు పింఛన్లు 4,425, డిబిటి ద్వారా పింఛన్లు మొత్తం 1,32,75000, ఇంటింటికీ పంపిణీ చేయు పింఛన్లు 2,114, ఇంటింటికీ పంపిణీ చేయు పింఛన్లుమొత్తం 64,96 ,500 కనుక మండలంలోని పింఛన్ దారులు అధికారులకు సహకరించి తమ పింఛన్‌డబ్బును సకాలంలో తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## క్రిటికల్ పోలీంగ్ స్టేషన్ల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు ప్రణాళికలు సిద్దం చేసుకోండి - జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్

### - కూడేరు మండలంలోని క్రిటికల్ పోలింగ్‌కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ

కూడేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు ప్రణాళికలు సిద్దం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు. మంగళవారం ఆయన కూడేరు మండలోంనిలోని కరుట్లపల్లి, చోళసముద్రం, జల్లిపల్లి, కూడేరులలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న రౌడీ షీటర్లు ట్రబుల్ మాంగర్స్ గురించి ఆరాతీశారు. ఈ సారి తగు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. ఎస్పీతోపాటు కూడేరు యుపిఎస్ సిఐ శివరాముడు వెంట వెళ్లారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యాలు





---

### Format C-1

## Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **MADHUSUDHAN REDDY YELLAREDDYGARI @ Y. MADHUSUDHANA REDDY**
Name of political party : **INDIAN NATIONAL CONGRESS**
Name of Election : **APLA - 2024**
Name of Constituency : **149- URAVAKONDA ASSEMBLY CONSTITUENCY.**

I, **MADHUSUDHAN REDDY YELLAREDDYGARI @ Y. MADHUSUDHANA REDDY,** S/o. Late Narayana Reddy Yellareddigari,aged 63 years, a candidate for the above mentioned elections, declare for Public information the details about my criminal antecedents:

**Pending Criminal Cases**

| SI No. | Name of the Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | Addl. Junior Civil Judge, Uravakonda | CC: 1376/2022 in Cr.No. 207/2019 of Uravakonda PS, Dt.29.08.2019 | Pending Summons to Accused | For the alleged offences U/s. 447, 506, 109 r/w. 34 of IPC. |
| 2 | Hon'ble II Addl. JCJ - cum - X Addl. Metropolital Magistrate, Kukatpally, R.R. District, Telangana. | STC-NI: 588/2022 | Pending Summons to Accused | For the alleged offences U/s. 138 of NI Act. |
| 3 | Hon'ble II Addl. JCJ - cum - X Addl. Metropolital Magistrate, Kukatpally, R.R. District, Telangana. | C.C. No. 6173/2022 | Pending Summons to Accused | For the alleged offences U/s. 120b, 406, 420, 465 of IPC. |

**B) Details about cases of conviction for criminal offences**

| | | | | |
|---|---|---|---|---|
| | NIL | NIL | NIL | NIL |

---

### Format C-1

## Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **TALARI RANGAIAH, D.NO. 8/1400, Yerranela Veedhi, Kalyanadurg, Anantapur District - 515761**
Name of political party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY(YSRCP)**
Name of Election : **Election to The Legislative Assembly of Andhra Pradesh**
Name of Constituency : **154 - Kalyanadurg Assembly Constituency**

I, **TALARI RANGAIAH** a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecidents :

**Pending Criminal Cases**

| SI No. | Name of the Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| NIL | NIL | NIL | NIL | NIL |

**B) Details about cases of conviction for criminal offences**

| SI. No | Name of the Court and Dates of orders | Description of Offence & punishment imposed | Maximum Punishment imposed |
|---|---|---|---|
| 1 | Judicial Magistrate of Second Class (Spl. Railways), Dharmavaram, Anantapur District. Dated 15-02-2019 | Allegedly involved in tress pass on to the Railway Track at Anantapur Railway Station. A case in STC No.126/2019 (Cr.No.353/2018, U/s 147 of Railway Act) and imposed a fine of Rs.150/- | Only a fine of Rs.150/- has been imposed |

- In case of election to Council of State or election to Legislative Council by MLAs, mention the election concerned in place of name of Constituency.

---

### Format C-1

## Declaration about criminal cases

(for Candidate to Publish in Newspapers, TV)

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (PublicInterest Foundation & Ors. Vs.Union of India &Anr.)

Name and address of candidate : **KAPU DAMODAR REDDY**
Name of political party : **INDEPENDENT CANDIDATE**
Name of Election : **APLA - 2024**
Name of Constituency : **149- URAVAKONDA ASSEMBLY CONSTITUENCY.**

I, **KAPU DAMODAR REDDY**, S/o. Late Kapu Krishna Reddy, aged 32 years, a candidate for the above mentioned elections, declare for Public information the details about my criminal antecedents:

**Pending Criminal Cases**

| SI No. | Name of the Court | Case No. and dated | Status of Case(s) | Section(s) of Acts Concerned and brief description of offence(s) |
|---|---|---|---|---|
| 1 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 2 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| 3 | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

**B) Details about cases of conviction for criminal offences**

| | | | | |
|---|---|---|---|---|
| | NIL | NIL | NIL | NIL |

## విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో పలువురు వైకాపాలో చేరిక

కూడేరు, ఏప్రిల్ 30 ప్రభాతవార్త

కూడేరు మండలం ఎంఎం హళ్లి గ్రామానికి చెందిన టిడిపి నాయ కులు గుజ్జల రాజప్ప, పరమేష్ వైసీపీలో చేరారు. పి.నారాయణపురం గ్రామంలోవైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థిపై విశ్వేశ్వర్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీ కండువా కప్పుకున్నారు. అదే విధంగా పి.నారాయణపురం గ్రామానికి చెందిన ఇటీవలే టిడిపిలో చేరిన ఆదినారాయణరెడ్డి సమక్షంలో తిరిగి పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

